

ఆదరిస్తే.. అభివృద్ధి చేస్తా!

- దేశంలో మోదీ.. పాలమూరులో అరుణమ్మ అంటే నమ్మకం
- పాలమూరు- రంగారెడ్డికి 60 శాతం నిధులకు కేంద్రం సిద్ధం
- మహబూబ్‌నగర్ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తా
- ఓటమి భయంతోనే స్థాయిని మరిచి సీఎం రేవంత్ విమర్శలు
- 'ఆంధ్రజ్యోతి'తో బీజేపీ పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణ



ఆంధ్రజ్యోతితో మాట్లాడుతున్న డీకే అరుణ

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

మహబూబ్‌నగర్, మే 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): 'ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధిలో.. సాగునీటి ప్రాజెక్టుల ఏర్పాటులో నా పాత్ర ఎంతో ఉంది. నాడు నేను కొట్లాడకపోతే ఈ ప్రాజెక్టులు వచ్చేవి కావు' అని అంటున్నారు బీజేపీ అభ్యర్థి, ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ. దేశంలో ప్రధాన మంత్రి మోదీ అంటే ప్రజలకు ఎంత నమ్మకం ఉందో.. మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో అరుణమ్మ అంటే అంత నమ్మకం ఉందని చెప్పారు. సేవ చేస్తాననే నమ్మకంతో తనను ఆదరిస్తున్నారని, ఆదరించి.. ఆశీర్వదిస్తే పాలమూరు పార్లమెంట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం ఆమె పలు విషయాలను 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు. ఆ వివరాలు..

పీఆర్ఎల్ఐ జాతీయ హోదా వివాదం.. ఆ ప్రాజెక్టు పూర్తికి ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

డీకే అరుణ: పాత డీపీఆర్ ప్రకారం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జూరాల బ్యాక్ వాటర్ ఆధారంగా చేపట్టాలి. ఆ ప్రాజెక్టు ఉద్దేశించిందే మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలను సస్యశ్యామలం చేయడం కోసం. అలాంటిది గత ప్రభుత్వం కమీషన్ల కోసం డీపీఆర్‌ను మార్చి, శ్రీశైలాన్ని సోర్స్‌గా చేసుకుంది. దీనివల్ల జాతీయ హోదా ఇవ్వడం సాధ్యం కాలేదు. పాత డీపీఆర్ ప్రకారం ప్రాజెక్టు కడితే కచ్చితంగా జాతీయ హోదా తెస్తాను. అలాగే ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న పీఆర్ఎల్ఐకి 60 శాతం నిధులు ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉంది. అయినా కాంగ్రెస్ నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. ఉమ్మడి పాలమూరులో ప్రతీ ఎకరాకు సాగునీరు ఇవ్వడానికి నేను చిత్తశుద్ధితో కృషి చేస్తాను. ఇప్పుడు పాలమూరులో ఉన్న మెజారిటీ ప్రాజెక్టులు అప్పుడు వైఎస్ హయాంలో నేను కొట్లాడి సాధించనవే. ఈ రోజు గొప్పలు మాట్లాడుతున్న వారు ఆ రోజు ఎవరూ కనిపించ లేదు.

ప్రశ్న: ప్రచారం ఎలా సాగుతోంది.. జనాదరణ ఎలా ఉంది?

డీకే అరుణ: ప్రజలు భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా నాకు బ్రహ్మరథం పడుతున్నారు. వారు ఇప్పటికే అక్కడ మోదీ, ఇక్కడ అరుణమ్మ గెలవాలని నిశ్చయించుకున్నారు. నా గెలుపుపై ప్రజలే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏ గ్రామానికి, మండలానికి, పట్టణానికి వెళ్లినా.. మోదీ చరిష్మా బాగా ఉందనేది స్పష్టమవుతోంది. అలాగే గడిచిన పదేళ్ల కాలంలో బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో చేసిన కొన్ని విప్లవాత్మక పనులు ప్రజల్లో చైతన్యాన్ని నింపాయి. జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామాలయం నిర్మాణం, బలరాముడి విగ్రహ ప్రతిష్ఠ, అత్యధిక జనాభా కలిగిన భారత్‌లో కొవిడ్ మహమ్మారిని పారదోలడం, అనేక ప్రపంచ వేదికల మీద భారత్ విశ్వగురు అని నిరూపించుకోవడం, జీ 20 సదస్సు నిర్వహించడం, విదేశాంగ విధానం మెరుగవడం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు ప్రజల్లో బీజేపీ అంటే అభిమానాన్ని పెంచాయి. జనాదరణ ఉండటంతో భారీ మెజారిటీతో గెలవబోతున్నాం.

ప్రశ్న: పాలమూరు అభివృద్ధికి మీ భవిష్యత్ ప్రణాళికలు ఏంటి?

డీకే అరుణ: మహబూబ్‌నగర్‌కు స్మార్ట్ సిటీ హోదా, మునిసిపాలిటీలకు కేంద్ర నిధులు, హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రీయల్ కారిడార్, షాద్‌నగర్‌లో మెగా మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తా. కృష్ణా రైల్వేలైన్ పూర్తి, పీఎం మిత్ర కింద నారాయణపేటలో టెక్స్‌టైల్ పార్క్, ఫుడ్ ప్రాసెసింగ్, మిల్లెట్, మామిడి ఫుడ్ చైన్ క్లస్టర్ల ఏర్పాటు, ప్రతీ గ్రామంలో 5జీ నెట్‌వర్క్, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, పాలమూరు విశ్వవిద్యాలయంతో ఐఐటీహెచ్, బిట్స్ పిలాని మధ్య భాగస్వామ్యం నెలకొల్పడం, ప్రసాద్ స్కీం కింద కురుమూర్తి దేవాలయం, మాణికేశ్వరి దేవాలయం, చెన్నకేశవ దేవాలయం, మన్యంకొండ లక్ష్మీవెంకటేశ్వర దేవాలయాన్ని అభివృద్ధి చేయిస్తా. ఆలయ పూజారులందరికీ దీపధూప నైవేద్యం పథకం అమలు చేయిస్తా. పాఠశాలల్లో ఆధ్యాత్మిక విద్యను అందించేందుకు ఎన్‌జీవోలతో భాగస్వామ్యం కల్పిస్తా. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, కేంద్ర విద్యాసంస్థలైన ఐఐటీ, ఎన్ఐటీ, రోజ్‌గార్ మేళాల నిర్వహణ, యువత క్రీడల్లో రాణించేందుకు క్రీడా మైదానాలు నెలకొల్పడానికి కృషి చేస్తా. నారీ శక్తి కింద ముద్ర యోజన, లక్‌పతి దీదీ పథకాల ద్వారా రుణాలు, నిధులు మంజూరు చేయిస్తా. స్టాండప్ ఇండియా కింద మహిళలు పని చేసుకునేలా కార్యక్రమాల రూపకల్పన చేయిస్తాను. ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణంతో పాటు ప్రధాన మంత్రి జన ఔషధి నెట్‌వర్క్‌ను విస్తృతం చేస్తాను.



కాంగ్రెస్ నాయకులు మీపై చేస్తున్న ఆరోపణలకు ఏం చెబుతారు?

డీకే అరుణ : క్షేత్రంలో తలపడటానికి బలం లేనప్పుడు, ఓడిపోతామనే భయం ఏర్పడినప్పుడు అలాగే మాట్లాడతారు. సీఎం రేవంత్‌రెడ్డి స్థాయిని మరచి విమర్శలు చేస్తున్నారు. ఆడబిడ్డనని కూడా చూడకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. మా కుటుంబం మొదటి నుంచి ప్రజాసేవలో ఉంది. ఇద్దరు అమరులయ్యారు. అలాంటి కుటుంబాన్ని అభాసుపాలు చేసేందుకు సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని ఏళ్లు ఉన్నప్పుడు వ్యాపారాలపై సమాచారం లేదా?.. బీజేపీలో చేరిన తర్వాతనే గుర్తుకు వస్తున్నాయా?.. కాంట్రాక్టులు చేసేవారు దొంగలా.. అలాంటప్పుడు ఈ ప్రభుత్వం దొంగలకే కాంట్రాక్టులు ఇస్తుందా? ప్రజల నుంచి నాకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక.. ఆరోపణలు చేస్తుండటంతో ప్రజలు విరగబడి నవ్వుతున్నారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం లేనివారు, జిల్లా కోసం ఏమీ చేయని వారు విమర్శలు చేస్తున్నారు.

పాలమూరుకు అరుణమ్మ గ్యారెంటీ

- మోదీ మరోసారి ప్రధాని కావాలని దేశం కోరుతోంది: డీకే అరుణ



కేశంపేటలో మాట్లాడుతున్న అరుణ

కేశంపేట, మే 8: దేశానికి నరేంద్ర మోదీ గ్యారెంటీగా ఉన్నారని, మహబూబ్‌నగర్ ఎంపీగా తనను గెలిపిస్తే పాలమూరుకు డీకే అరుణమ్మ గ్యారెంటీగా ఉంటుందని బీజేపీ ఎంపీ అభ్యర్థి అరుణ అన్నారు. బుధవారం ఆమె రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ, ఇప్పలపల్లి, వేముల్‌నర్వ, కేశంపేట, కొత్తపేట, అల్వాల, ఎక్లాస్‌ఖాన్‌పేటలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందన్నారు. రోడ్లు, రైల్వే లైన్లు, స్టేషన్ల ఆధునికీకరణ, రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ముద్రలోన్లు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ఈ ఎన్నిక దేశానికి సంబంధించిందని, దేశాన్ని కాపాడే బీజేపీని గెలిపించాలని కోరారు. మంగళగూడకు చెందిన కొట్టం సుదాకర్ రెడ్డి తన అనుచరులతో అరుణ సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, పార్టీ మండల అధ్యక్షుడు రొల్లు రాఘురాములు, మోటె శ్రీనివాస్, సొప్పరి నరసింహ, నరేందర్ రెడ్డి, ఐలయ్య, కుమార్, లక్ష్మణ్ నాయక్, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

FORMAT C-1 TO C-3
FORMAT C-1
(For Candidate to Publish in News Papers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court In WP (civil) 0. 536 of 2011 (public interest foundation & ors. Vs. Union of India & Anr.)

I, SMT. D.K ARUNA @ ARUNDHATHI husband's name **D.K. BHARATH SIMHAREDDY,** Aged about 64 years, Her Postal Address **H.No.8-6-213, PADMAVATHI COLONY, MAHABUBNAGAR TOWN, 11.MAHABUBNAGAR DISTRICT** (74-Assembly constituency comprised withing) **MAHABUBNAGAR** Parliamentary (Constituenccy) (1) I am a candidate setup by **BHARATIYA JANATA PARTY WITH IS A RECOGNISED NATIONAL PARTY.**

I, SMT. D.K ARUNA @ ARUNDHATHI a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Table-I

(a)	FIR No. with name and address Of Police Station concerned	FIR No.188/2018 Police Station Maldakal, Maldakal Mandal, Jogulamba Gadwal Dist.	FIR.No. 324/2018 Police Station, Gadwal Town, PS, Jogulamba Gadwal Dist.	FIR.N0.36OF2024 Police Station Utkoor PS. Narayanpet District
(b)	Case No. with name of the court	359/2019 Judicial Magistrate of First Class at Gadwal Town, Joguamba Gadwal District	No (Not Numbered in trial court) Judicial Magistrate of First Class at Gadwal Town Jogulamba Gadwal District	No (Not Numbered in trial court) Judicial Magistrate of First Class at Narayanpet and District
(c)	Section(s) of concerned Acts/Codes involved(give no. of the setion,e.g.Section of IPC,etc.)	Under Section 188 of IPC. Police Station Maldakal Mandal.	Under Section 188 of IPC. Police Station, Gadwal Town, PS, Jogulamba Gadwal	Under Section 188 of IPC and sec 26 TS Dist. Police Act 1329f of Utkoor PS.
(d)	Brief description of offence	Disobedience to order duly promulgated by public servant	Disobedience to order duly promulgated by public servant	Disobedience to order duly promulgated by Public Servant Penalty for violating provisions contained in sections 23, 24 and 25
(e)	Whether charges hav been farmed (mention YES or NO)	YES	NO	NO
(f)	If answer against (e) above is YES then give the date on whichcharges were formed	Dated. 30-05-2023	Not Applicable	Not Applicable
(g)	Whether any Appeal /Application on for revision proceedings (Mention YES or NO)	NO	NO	NO

Table- II

(a)	FIR No. with name and addres Of police Station concerned	FIR No.27/2020 Police Station Gadwal Town, Jogulamba Gadwal Dist.	FIR.No.23/2020 Police Station, K.T.Doddi K.T.Doddi Mandal.	FIR.N0.330/2021 Police Station GadwalTown, Jogulamba Gadwal District
(b)	Case No. with name of the court	C.C.No.457/2021 Judicial Magistrate of First Class at Gadwal Town	No (not numbered in trial court) Judicial Magistrate of First Class at Gadwal Town.	No (not numbered in trial court) Judicial Magistrate of First Class at GadwalTown
(c)	Section(s) of concerned Acts/Codes involved (give no,of the section, e.g. Section of IPC,etc.)	Under Section188 of IPC. Police Station GadwalTown	No (not numbered in trial court) Judicial Magistrate of First Class at Gadwal Town.	Under Section 188 of IPC.Police Station Gadwal Town
(d)	Brief description of offence	Disobedience to order duly promulgated by public servant.	Disobedience to order duly promulgated by public servant. Punishment for bribery Illegal payments in connection with an election Acts done by several persons in furtherance of common intention Corrupt practices	Disobedience to order duly promulgated by public servant.
(e)	Whether charges have bee farmed (mention YES or NO)	NO	NO	NO
(f)	If answer against (e) above is YES,then give the date on which charges were farmed	Not Applicable	Not Applicable	Not Applicable
(g)	Whether any Appeal / Application on for revision proceedings (Mention YES or NO)	NO	NO	NO

ముదిరాజుల.. హక్కుల కోసం ఉద్యమం

- వారిని నిర్లక్ష్యం చేసిన బీజేపీ, బీఆర్ఎస్ - ఆత్మీయ సభలో వంశీచంద్‌రెడ్డి




సభలో మాట్లాడుతున్న వంశీచంద్‌రెడ్డి

షాద్‌నగర్ అర్బన్, మే 8: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి, తనను లోక్‌సభకు పంపిస్తే ముదిరాజ్‌ల అభివృద్ధి, హక్కుల సాధన కోసం ఉద్యమిస్తానని కాంగ్రెస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి చెప్పారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో నియోకవర్గ స్థాయి ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం నిర్వహించారు. ముదిరాజ్ సభ అధ్యక్షుడు అంచ రాములు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి వంశీచంద్‌రెడ్డి హాజరై మాట్లాడారు. వెనుకబడిన వర్గాల్లో అత్యధిక జనాభా కల్గిన ముదిరాజ్‌లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే వాడుకుందన్నారు. బీసీ డీ గ్రూప్‌లో ఉన్న ముదిరాజ్‌లను ఏ గ్రూపులో చేర్చాలని పోరాటాలు చేసినా ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ముదిరాజ్‌ల పట్ల బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మొసలి కన్నీరు కారుస్తూ, మరోసారి మోసం చేయడానికి మాయమాటలు చెబుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే ముదిరాజ్‌ల అభ్యున్నతికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలని ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలను సైతం కేటాయించారని గుర్తు చేశారు. ముదిరాజ్‌లను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అండగా నిలువాలని కోరారు. తనను గెలిపిస్తే గ్రామాల్లోని చెరువులపై పూర్తి హక్కులు కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే సి. ప్రతాప్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు కొంకళ్ల చెన్నయ్య, అంబటి ప్రభాకర్, కావలి యాదయ్య, కందివనం సూర్య ప్రకాష్, అందె మోహన్, కావలి శ్రీశైలం, సురేష్, శ్రీధర్ పాల్గొన్నారు.


ఈత చెట్లు దగ్ధం

- మూడు గ్రామాల కార్మికులకు నష్టం



దగ్ధమౌతున్న చెట్లు

అయిజ, మే 8: జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలం బైనపల్లి గ్రామంలో బుధవారం ఈత చెట్లు దగ్ధమయ్యాయి. వాటి ద్వారా పులికల్, రాజాపూర్, బైనపల్లి గ్రామాలకు చెందిన పది మంది గీత కార్మికులు ఉపాధి పొందుతున్నారు. 376 సర్వే నంబరులో మూడు ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి, 2,321 ఈత చెట్లను పెంచారు. కుట్కనూర్, రాజాపూర్, బైనపల్లి గ్రామాల మధ్యన పాత మారెమ్మ అవ్వ గాలిమారు వాగు సమీపంలో చెట్లకు మంటలు వ్యాపించాయి. మంటలకు గాలి తోడవడంతో చెట్లన్నీ కాలి బూడిదయ్యాయి.



కాలిపోయిన చెట్లు

సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి : ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి



దామరగిద్దలో మాట్లాడుతున్న మన్నె శ్రీనివాస్‌రెడ్డి

దామరగిద్ద, మే 8 : సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు పార్లమెంటు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం దామరగిద్ద మండల కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. సాధ్యం కానీ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసి, పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు అడగాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా తీసుకువచ్చిన రైతుబంధు పథకం నేటికీ రైతులు పంటకోస్తున్నా రైతులకు అందలేదన్నారు. వచ్చే దసరా పండుగలోపు కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోడం, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కా వడం ఖాయం అన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా తీసుకొస్తానని పాలమూరు ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పని చేసి ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బక్క నర్సప్ప, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ గాలి మాటలు..

హన్వాడ : కాంగ్రెస్‌వన్నీ గాలి మాటలని, ఆ పార్టీ చెప్పేదానికి.. చేసే పనులకు పొంతన లేదని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి హన్వాడ మండలం మునిమొక్షం, వేపూర్, గొండ్యాల గ్రామాల్లో బుధవారం ప్రచారం చేశారు. తనను మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే మీకు అందుబాటులో ఉండి పాలమూరు అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఐదు నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. ఎక్కడికెళ్లినా ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరిస్తున్నారని, మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీపీ బాలరాజు, నాయకులు రమణారెడ్డి, చెన్నయ్య, నరేందర్, కొండాబాలయ్య, కృష్ణయ్యగౌడ్, నాగయ్య పాల్గొన్నారు.



మునిమొక్షంలో ఉపాధి హామీ పనుల వద్ద గడ్డపారతో తవ్వుతున్న శ్రీనివాస్‌గౌడ్; చిత్రంలో మన్నె శ్రీనివాస్‌రెడ్డి

ఈదురు గాలులు... చిరు జల్లులు

- కాస్త తగ్గిన ఎండవేడిమి

మహబూబ్‌నగ ర్/నారాయణపేట/నాగర్‌కర్నూల్ టౌన్/గద్వాల/వనపర్తి అర్బన్ మే 8 : ఉమ్మడి జిల్లాలో ఎండవేడిమికి ఉక్కిరిబిక్కిరైన జనాలకు రెండ్రోజులు ఈదురుగాలులు, చిరుజల్లులతో వాతావరణం కొంత చల్లబడింది. దీంతో ప్రజలకు ఎండవేడిమి నుంచి కాస్త ఊరట లభిస్తోంది. మంగళవారం రాత్రి బలమైన ఈదురుగాలులతో పాటు జిల్లాలో అక్కకక్కడ చినుకులు పడ్డాయి. కోయిలకొండ మండలంలో 1.5 మి.మీ, పాలమూరులో 0.3 మి.మీ., హన్వాడలో 0.4 మి.మీ., గండీడ్‌లో 0.7 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఇక బుధవారం జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లిలో 43.2, గద్వాల 42.7, కేటీదొడ్డిలో 42.5, అలంపూర్‌లో 42.3, ధరూర్‌లో 42, అయిజలో 41.9, ఉండవెల్లిలో 41.5, ఇటిక్యాలలో 41.1, రాజోలిలలో 41.1, మానవపాడు, మల్దకల్‌లో 40, గట్టులో 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వనపర్తి జిల్లా ఆత్మకూరులో 42.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. చిన్నంబావి 42.0, కొత్తకోట, శ్రీరంగాపురం 41.1, అమరచింత 40.8, పెబ్బేరు 40.6, పాన్‌గల్ 40.3, ఘణపూర్, పెద్దమందడి 40.2, మదనాపురం 40, వీపనగండ్ల 39.9, గోపాల్‌పేట 39.8, వనపర్తి 39.6, రేవల్లి 39.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లిలో 42.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఉప్పునుంతలలో 41.5, పెద్దకొత్తపల్లిలో 41.5, వంగూరులో 41.2, కొల్లాపూర్‌లో 41.0, కోడేరులో 40.9, చారకొండలో 40.7, అచ్చంపేటలో 40.6, బల్మూరులో 40.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యా యి. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలంలో 40.5 డిగ్రీలు, సీసీకుంటలో 40.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదుకాగా, మూసాపేటలో 40, మిడ్జిల్, కౌకుంట్ల, దేవరకద్రలో 39.8 డిగ్రీలు నమోదయ్యాయి. నారాయణపేట జిల్లా కోస్గి మండలంలో 39 డిగ్రీలు, మక్తల్‌లో 39 డిగ్రీలు, నర్వలో 38 డిగ్రీలు, కృష్ణలో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.



గాధిర్యాల్ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం

తడిసిన ధాన్యం

మహమ్మదాబాద్ : అకాల వర్షం రైతులకు కన్నీరే మిగ్చింది. బుధవారం సాయంత్రం మండలంలో వర్షం కురిసింది. దాంతో గాధిర్యాల్ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

దెబ్బతిన మామిడితోటలు

బాలానగర్: బాలానగర్ మండలంలో మామిడి తోటలు పక్షికంగా దెబ్బతిన్నాయి. సుమారు 124ఎకరాల విస్తీర ణంలో 22 మంది రైతులకు నష్టం వాటిల్లినట్లు రైతులు బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. జడ్చర్ల హార్టికల్చర్ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇప్పించాలని వేడుకున్నారు.

గట్టు : మండలంలోని రాయపురం, మాచర్ల, గట్టు, ఇందువాసి తదితర గ్రామాల్లో వీచిన ఈదురు గాలులకు మామిడి తోటలకు నష్టం వాటిల్లింది. చెట్లకు కాసిన మామిడి కాయలు నేలకురాలాయి. అదేవిధంగా చిన్నపాటి నివాస గుడిసెలు దెబ్బతిన్నాయి. గట్టు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న రైస్ మిల్లు షెడ్డు గాలికి కూలిపోయాయి. దాంతో రైస్‌మిల్లు యాజమాని అంబూసకు రూ. 10 లక్షల నష్టం వాటిల్లిందని తెలిపారు.



కూలిపోయిన గట్టు సమీపంలో నిర్మాణంలో ఉన్న రైస్ మిల్లు పరికరాలు

పిడుగుపాటుకు ఆవు మృతి

ఊర్కొండ: పిడుగుపాటుకు ఆవు మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలో చోటు చేసుకుంది. బాధిత రైతు బండి శ్రీశైలం తెలిపిన వివ రాల ప్రకారం మండల కేంద్రంలో మంగళవారం సా యంత్రం నుంచి రాత్రి వరకు ఈదురుగాలులతో కూడిన వర్షం రావడంతో పొలంలో బండికి ఆవును కట్టేసి ఇంటికి వచ్చాడు. బుధవారం వెళ్లి చూడగా అప్పటికి ఆవు మృతి చెందిందని వాపోయాడు. ఆవు విలువ సుమారు రూ. 60 వేల ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.



ఊర్కొండలో పిడుగుపాటుకు మృతి చెందిన ఆవు



అట్టహాసంగా రెడ్‌క్రాస్ దినోత్సవం




సమావేశంలో మాట్లాడుతున్న లయన్ నటరాజ్

మహబూబ్‌నగర్‌విద్యావిభాగం, మే 8 : అంతర్జాతీయ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్‌టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా రెడ్‌క్రాస్ సంస్థకు వలంటీర్లు ఉన్నరని తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు జాన్ హెన్రీ డూన్ హంట్ జయంతి సందర్భంగా యన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళ్లు అర్పిం చారు. కార్యక్రమంలో బాబుల్‌రెడ్డి, అశ్వని చంద్రశేఖర్, అశోకుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైవర్‌పై కేసు నమోదు

మహమ్మదాబాద్, మే 8 : మహబూబ్‌నగర్ జిల్లా మహ్మదాబాద్ మండల కేంద్రం లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం.. మండలకేంద్రంలో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకొని డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



బీజేపీ, బీఆర్‌ఎస్‌లకు ఓట్లు వేయొద్దు


- మాజీ ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళి



కల్వకుర్తిలో మాట్లాడుతున్న మాజీ ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళి

కల్వకుర్తి, మే 8 : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు ఓట్లు వేయొద్దని మాజీ ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళి కోరారు. జాగో తెలంగాణ (టీఎస్‌బీఎఫ్)ఆధ్వర్యంలో చేపట్టిన బస్సుయాత్ర బుధవారం రాత్రి కల్వకుర్తికి చేరుకుంది. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ చౌరస్తాలో జరిగిన సమావేశంలో ఆకునూరి మురళి మాట్లాడారు. అబద్ధపు, విష విభజన రాజకీయాలను ఓడించాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ మోదీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలుపర్చలేదని, దీంతో నిరుద్యోగ సమస్య తీవ్రమైందన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 1న హైదరాబాద్‌లో ప్రారంభమైన జాగో తెలంగాణ బస్సుయాత్ర 11వ తేదీన ముగుస్తుందన్నారు. ప్రజలు మద్యానికి, డబ్బుకు అమ్ముడుపోకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆకునూరి మురళి కోరారు. ప్రొఫెసర్లు లక్ష్మీ నారాయణ, పద్మజ, వినయ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.









ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

- పీఎం శ్రీ యోజనకు ఉమ్మడి జిల్లాలో 115 పాఠశాలలు ఎంపిక
- ఒక్కో పాఠశాలకు ప్రతీ ఏటా రూ. 40 లక్షల చొప్పున నిధులు
- ఐదేళ్లపాటు కొనసాగింపు
- కార్పొరేట్ తరహాలో బోధన, వసతులకు చర్యలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం మే 8 : కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ రానుంది. కార్పొరేట్ పాఠశాలల వసతులు కల్పించే విధంగా సర్కార్ బడులు బలోపేతం కానున్నాయి. ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా (పీఎంశ్రీ) యోజనను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుంది అందులో భాగంగా విడతల వారీగా పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రెండు విడతలుగా పాఠశాలలను ఎంపిక చేశారు. మొదటి విడతలో 69, రెండవ విడతలో 46 పాఠశాలలను ఎంపిక చేశారు. ఇందకు ఎంపికైన పాఠశాలల అభివృద్ధికి రెండు కోట్ల ఖర్చు చేయనున్నారు. ఐదేళ్ల పాటు పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగనుంది. ప్రతీ ఏటా పాఠశాలకు రూ. 40లక్షలు మంజూరు కానున్నాయి. ఈ పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, డిజిటల్ గ్రంథాలయం, ఇంటర్‌నెట్, ప్రయోగశాలు, కెరియర్ గైడెన్స్ విద్యార్థులకు కల్పించడం, క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు ఆదునాతన సౌకర్యలతో క్రీడాసామగ్రి, సోలర్, విద్యుత్ ఫ్యానల్ ఏర్పాటు, పాఠశాలల స్థాయి నుంచే విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సులు అమలు, పలు రకలైనా సౌకర్యాలు కల్పిస్తారు.


రాజాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వేసిన రంగులు


వెన్నచెడ్‌లోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పనులు

● ఎంపికైన పాఠశాలల పేరు మార్పు

ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా కింద ఎంపికైన పాఠశాలల పేరు ముందు పీఎంశ్రీ పాఠశాల అని పేరు ముందు తప్పని సరిగా ఉంచాలని ఇప్పటికే అన్ని పాఠశాలలకు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాలో 3,340 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా మొదటి విడతలో గతేడాది చివరలో మహబూబ్‌నగర్ జిల్లాలో 17 , నాగర్‌కర్నూల్ 17 , నారాయణపేట 12, జోగుళాంబ గద్వాల 12 , వనపర్తి 11 పాఠశాలలను ఎంపిక చేశారు. వీటికి నిధులు మంజురు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నారు. రెండ విడత కింద 46 పాఠశాలలను ఎంపిక చేశారు ఇందులో ప్రాథమిక ఉన్నత , గురకుల, కేజీబీవీలు ఉన్నాయి.

ప్రభుత్వ ఆదేశానుసారం పనులు

ఎంపికైన పాఠశాలలను ప్రభుత్వ ఆదేశానుసారంగా మౌలిక వసతులు తదితర పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. అన్ని వసతులు కల్పించే విధంగా దృష్టి పెట్టాం. పాఠశాలను అందంగా తీర్చిదిద్దుతాం. మెరుగైన విద్య అందించేందుకు కృషి చేస్తాం.

- ఎ.రవీందర్ డీఈవో, మహబూబ్‌నగర్

అదుపు తప్పి ఓల్వో బస్సు బోల్తా

- ఇద్దరు ప్రయాణికులకు గాయాలు


బస్సు ప్రమాదాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

అడ్డాకుల, మే 8: అదుపు తప్పి ఓల్వో బస్సు బోల్తా పడగా ఇద్దరి ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. ఈ ఘటన మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల స్నేహఫామ్ సమీపంలోని 44వ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. బెంగుళూరు నుంచి 17మంది ప్రయాణికులతో మంగళవారం రాత్రి హైదరాబాద్‌కు బయలు దేరిన ఆరెంజ్ ఓల్వో బస్సు అడ్డాకులకు రాగానే అదుపు తప్పి బోల్తా పడింది. దాంతో వంశీ, ప్రజ్ఞా అనే ఇద్దరు ప్రయాణికులకు గాయాలు కాగా, ఎల్‌అండ్‌టీ సిబ్బంది, పోలీసులు అంబులెన్స్‌లో మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మిగతా ప్రయాణికులను అదే కంపెనీకి చెందిన మరో వాహనంలో హైదరాబాద్‌కు పంపారు. కాగా, బస్సు ప్రమాద సంఘ టనతో ప్రయాణికులు తీవ్ర భయభ్రాంతులకు గురైయ్యారు. ప్రాణనష్టం జరగకపోవడంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ శ్రీనివాసులు, పోలీసులు పరిశీలించారు. ప్రయాణికుడు వంశీ ఫిర్యాదుతో డ్రైవర్ రత్నంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నగదు, మద్యం పట్టివేత


ఖిల్లాఘణపురంలో పట్టుబడిన మద్యం కాటన్లతో ఎస్ఐ శ్రీహరి

బాలానగర్, మే 8: మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద బుధవారం పోలీసుల వాహనాల తనిఖీలు చేపట్టారు. కర్ణాటక రాష్ట్రం చ్బిల్లాపూర్‌కు చెందిన నారాయణ స్వామి అనే వ్యక్తి వద్ద ఉన్న రూ. 50,010 ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తిరుపాజీ తెలిపారు. పట్టుబడిన డబ్బులకు సంబంధించి ధ్రువపత్రాలను చూయించి తిరిగి తీసుకోవచ్చని ఎస్సై సూచించారు.

ఖిల్లాఘణపురం శివారులో..

ఖిల్లాఘణపురం : వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురం మండల కేంద్రంలోని శివారు ప్రాంతంలో బుధవారం అక్రమంగా నిల్వ చేసిన మద్యం సీసాలను పట్టుకున్నట్లు ఎస్ఐ శ్రీహరి తెలిపారు. భూత్పూర్ మండలం కరివేన గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ అనే వ్యక్తి మహబూబ్ నగర్ ప్రధాన రహదారి రైస్ మిల్ పక్కన ముళ్ల పొదల్లో 12 బీర్ కాటన్లు, నాలుగు ఫుల్ బాటిల్‌లు, ఆరు ఆఫ్ బాటిళ్ల మద్యం సీసాల కాటన్లను వాహనంలో తరలించడానికి సిద్ధంగా ఉండగా విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు చేసి సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. సుమారు రూ. 30వేల విలువ గల 98.85 లీటర్ల సామార్థ్యం గల మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో అక్రమంగా మద్యాన్ని తరలించే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వివరించారు.

తలుపునూరు గ్రామంలో..

రేవల్లి : వనపర్తి జిల్లా రేవల్లి మండలంలోని తలుపునూరు తండాకు చెందిన మూడవత్ రేఖ్య బుధవారం ఉదయం సారాను విక్రయించేందుకు తీసుకెళ్తుండగా పోలీసులు మార్గం మధ్యలో పట్టుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతిరెడ్డి తెలిపారు.

సరిహద్దు మండలాల్లో ఇసుక దందా

- ఉదండాపూర్ రిజర్వాయర్‌లో ఫిల్టర్ ఇసుక తయారీ


ఇసుకను తరలిస్తున్న టిప్పర్(ఫైల్)

నవాబ్‌పేట,మే 8: మండలాల సరిహద్దులో ఉన్న ఉదండాపూర్ రిజర్వాయర్‌లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డాగా మారింది. ఇది రెండు మండలాలు (నవాబ్‌పేట, జడ్చర్ల) సరిహద్దులో ఉండటం తో ఇసుక వ్యాపారులు రాత్రి పగలు తేడా లేకుండా ఫిల్టర్ ఇసుక తయారు చేస్తూ ఇతర ప్రాంతాకు తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. జడ్చర్ల మండలం లోని ఉదండాపూర్, ఒల్లూర్, ఖానాపూర్ నవాబ్‌పేట మండలంలోని కారుకొం డ, సిద్దోటం, తీగలపల్లి గ్రామాల మధ్య ప్రభు త్వం ఏర్పాటు చేసిన ఈ రిజర్వాయర్‌లో వివిధ గ్రామాలకు చెందిన ఇసుక వ్యాపారులు దూరంగా ఇసుక మట్టి తీసుకువచ్చి ఇక్కడ తయారు చేసి ఫిల్టర్ ఇసుకను జడ్చర్ల, మహబూబ్ నగర్ ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ పనులు నిలిచి పోవడం రిజర్వాయర్ గుంతల్లో పుష్కలంగా నీరు ఉండటంతో టిప్పర్ల ద్వారా మట్టి తీసుకు వచ్చి కడిగి ఇసుకగా మార్చి వివిధ ప్రాంతాలను నాణ్యమైన ఇసుక పేరుతో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అయితే జడ్చర్ల పోలీసులు ఇక్కడకు వచ్చినప్పుడు ఇది మీ పరిధి కాదు నవాబ్‌పేటకు వస్తుందని చెప్పి వారిని తిప్పి పంపుతున్నారని, నవాబ్‌పేట పోలీసులు వస్తే జడ్చర్ల పోలీసుల పరిధి అంటూ దాట వేస్తున్నట్టు సమాచారం. దీంతో రెండు మండలాల పోలీసులు సరిహద్దు ప్రాంతం మనకెందుకులే అన్నట్టు వెనక్కి తగ్గుతున్నట్లు తెలిసింది. వ్యాపారులు తమ వ్యాపారాన్ని అడ్డు అదుపు లేకుండా సాగిస్తున్నట్లు సమాచారం. పోలీసు అధికారులు స్పందించి ఇసుక అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలని కోరుతున్నారు. అలాగే రిజర్వాయర్ గుంతల్లో మొరం, ఎర్రమట్టిని రాత్రివేళల్లో కొందరు వ్యక్తులు పక్క గ్రామాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిసింది. ఇదే విషయమై నవాబ్‌పేట ఎస్ఐ అభిషేక్ రెడ్డిని వివరణ కోరగా ఇసుక తరలింపు తమ దృష్టికి రాలేదని ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కేంద్రంలో కాంగ్రెస్ వస్తే రాష్ట్రానికి ఎక్కువ నిధులు

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి


మహమ్మద్ హుస్సేన్‌పల్లిలో మాట్లాడుతున్న చిన్నారెడ్డి

అడ్డాకుల, మే 8 : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి అధికారంలోకి వస్తే రాష్ట్ర పథకాల అమలుకు ఎక్కువ నిధులు వస్తాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి అన్నారు. బుధవారం మూసాపేట మండల పరిధిలోని మహమ్మద్‌హుస్సేన్‌పల్లిలో నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్రంలో ఐదు గ్యారెంటీలు అమలు అవుతున్నాయని అన్నారు. మహమ్మద్‌హుస్సేన్‌పల్లిని ఘణపూర్ మండలంలో కలుపుతామని, ఘణపూర్ నుంచి బీటీ రోడ్డు, గ్రామంలో సీసీ రోడ్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని విమర్శించారు. గ్రామంలో స్కూల్, ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో స్టేట్ ఏఐసీసీ కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్యారెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్, కిరణ్‌కుమార్, ఐ.సత్యారెడ్డి, యాదయ్య, నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

రిజర్వేషన్లు కాపాడుకుందాం

- తెలంగాణ రాష్ట్ర మాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్


నాగర్‌కర్నూల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర మాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్

నాగర్‌కర్నూల్ టౌన్, మే 8: దేశ వ్యాప్తంగా 400 సీట్లు గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామన్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్లను కాపాడుకుందామని తెలంగాణ రాష్ట్ర మాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ పిలుపునిచ్చారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి నివాసంలో తెలంగాణ రాష్ట్ర మాల జేఏసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం రక్షించాలంటే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌ను బలపరుచాలన్నారు. మోదీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రతీ పేదవాడి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని అమలు నోచుకోలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాలలను ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిందన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల్లో మాల జేఏసీ కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవికి సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని మాలలంతా ఏకమై కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి చిన్నవెంకటేష్, తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు తైలి వెంకటస్వామి, నాయకులు అనిల్, దాసరి భాస్కర్, చింతనత్తి, దాసరి చెన్నయ్య, మల్లయ్య, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలుడిపై వీధి కుక్కల దాడి

గట్టు, మే 8 : చిన్నపిల్లలపై వీధికుక్కలు దాడి చేస్తున్నాయి. దాంతో చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం గద్వాల జిల్లా గట్టు మండలం తప్పెట్లమొర్సు గ్రామంలో ప్రవీణ్ అనే బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. తోడపై కుక్కలు కరవడంతో రక్త గాయమైంది. బాలుడిని తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అధికారులు స్పందించి గ్రామంలోని వీధి కుక్కలను తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

వెల్దండ, మే 8 : మండలకేంద్రం సమీపంలో హైదరాబాద్ - శ్రీశైలం ప్రధాన రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంపై బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరానికి చెందిన చాకలి రమేష్ కల్వకుర్తిలో ఓ శుభకార్యానికి హాజరై కారులో తిరిగి వెళ్తుండగా వెల్దండ సమీపంలో వెనుక నుంచి అంబులెన్స్ వచ్చి ఢీకొన్నది. దీంతో కారు బోల్తాపడి అందులో ఉన్న రమేష్, అత్త సత్యమ్మ, మామ రాంచంద్రయ్యలకు గాయాలయ్యాయి. దీంతో రమేష్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవి తెలిపారు.

కారు బీభత్సం

హన్వాడ మే 8: మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలోని నాయినోనిపల్లిలో బుధవారం మధ్యాహ్నం కారు బీభత్సం సృష్టించింది. ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టడంతో ఆటో, స్కూటీ, రెండు మోటార్ సైకిళ్లు ధ్వంసమయ్యాయి. మహబూబ్‌నగర్ నుంచి దౌల్తాబాద్ వెళ్తున్న కారు మైనంపల్లి గ్రామ స్టేజీ వద్ద ఆగి ఉన్న మోటార్ సైకిల్‌ను ఢీకొనడంతో సల్లోనిపల్లి గ్రామానికి చెందిన తిరుపతి, రాజులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ నిర్లక్ష్యంగా కారు నడపడంతో వల్ల ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఎక్కువగా ప్రజలు ఉండే ప్రాంతంలో అయితే ప్రాణనష్టం జరిగేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు.

నేడు బీడీ కార్మికుల వేతనాల పెంపుపై చర్చలు

చిన్నచింతకుంట, మే 8: ఉమ్మడి జిల్లాలో బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటుగా వేతనాల పెంపుపై గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బీడీ కార్మిక సంఘం ప్రతినిధులు, బీడీ ఫ్యాక్టరీల యజమాలతో చర్చలు జరుగనున్నట్లు టీఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్, నాయకులు యాదగిరి బుధవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. వేతనాలతో పాటుగా పీఎఫ్, గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. గత రెండేళ్ల క్రితం జరిగిన ఒప్పందంలో గ్రాట్యుటీ విషయంలో బీడీ పరిశ్రమల యజమానులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం వల్ల అనేక మంది కార్మికులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వేళ డిమాండ్లు అంగీకరించని యెడల ఆందోళనకు సిద్ధమవుతాయని తెలిపారు.

మృత్యువాత పడుతున్న ఆదిత్య గ్రేటర్ ఫ్లెమింగో పక్షులు


విద్యుత్ ఘాతానికి మృతి చెందిన ఫ్లెమింగో పక్షులను పరిశీలిస్తున్న జన విజ్ఞాన వేదిక సభ్యుడు

కొల్లాపూర్, మే 8 : కృష్ణానది పరి వాహక ప్రాంతంలో 760 కేవీ విద్యుత్ లైన్లకు తాకి మృత్యు వాతపడుతున్న ఆదిత్య గ్రేటర్ ఫ్లెమింగో పక్షులను బుధవారం జన విజ్ఞాన వేదిక టీం సభ్యులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక టీం సభ్యుడు మహ్మద్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట వెంకల్ సమీపంలో 760కేవీ విద్యుత్ లైన్లకు తాకి మృత్యువాత పడుతున్న ఆది త్యగ్రేటర్ ఫ్లెమింగో పక్షులు మృత్యువాత పడుతున్నాయన్నారు. ప్రభుత్వం చొరవ చూపి బర్డ్ ఫ్లై డైవర్ట్ రిఫ్లెక్టర్లను ఏర్పాటు చేయాలని కోరారు. వేసవిలో ఇతర ప్రాంతాల నుంచి కృష్ణానది తీరానికి వలస వచ్చే పక్షులను ప్రభుత్వం పరిరక్షించాలని వారు కోరారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సభ్యులు రమణ, జలగం మద్దిలేటి ఉన్నారు.

కంపెనీ లేబుల్స్‌తో రైతులకు కుచ్చుటోపీ

- గద్వాల జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన టెక్స్‌మో కంపెనీ లీగల్ అధికారులు

గద్వాల క్రైం, మే 8 : తమ కంపెనీ పేరుతో నకిలీ లేబుల్స్‌తో విక్రయాలు చేస్తూ రైతులకు కుచ్చు టోపీ వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని టెక్స్‌మో కంపెనీ లీగల్ అధికారులు అస్లాబ్ సలీం, నాగరాజు కోరారు. బుధవారం గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్‌కు వారు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి వారు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గద్వాల జిల్లాకు చెందిన లక్ష్మీనారాయణ ఇంజనీరింగ్ కో యజమాని విజయకుమార్‌రెడ్డి టెక్స్‌మో కంపెనీకి చెందిన పీవీసీ, యూపీవీసీ, డ్రిప్ సామగ్రి తదితర పైపులను నాసిరకం టెక్స్‌మో గోల్డ్‌పేరుతో రైతులకు విక్రయిస్తూ మోసగిస్తున్నారన్నారు. కొన్ని రోజులుగా జిల్లాలోని వివిధ గ్రామాల రైతులకు నాసిరకం వ్యవసాయోతర పైపులను కంపెనీ నిర్ణయించిన ధరల కంటే తక్కువ ధరకు విక్రయాలు చేస్తున్నారన్నారు. ఒరిజనల్ టెక్స్‌మో కంపెనీ పైపులకు ఏ మాత్రం తీసిపోకుండా అలాగే ఉండే టెక్స్‌మో గోల్డ్ ఉండటంతో ఆ కంపెనీ నిర్వాహకులు గుర్తించి రైతులను వాకబు చేశారన్నారు. రైతుల ద్వారా సమాచారం తెలుసుకొని నాసిరకం పైపులను విక్రయిస్తున్న వ్యాపారి విజయ్‌కుమార్‌రెడ్డి గోదామ్‌ను పోలీసుల సహాయంతో సోదాలు చేయగా అందులో రూ. 10లక్షల విలువ చేసే నాసిరకం వ్యవసాయేతర డ్రిప్‌పైపులు, ఇతరత్ర పైపులను గుర్తించామన్నారు. టెక్స్‌మో కంపెనీ పేరుతో నాసిరకం పైపులను రైతులకు విక్రయాలు చేయడంతో పాటు వారిని మోసం చేస్తున్నట్లు వారు తెలిపారు. మార్కెట్‌లో తక్కువ ధరకై పైపులు విక్రయిస్తున్నట్లు రైతుల ద్వారా గుర్తించి లక్ష్మీనారాయణ ఇంజనీరింగ్ కో లిమిటెడ్ నిర్వాహకుడిపై చీటింగ్ కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై సీఐ భీమాకుమార్ వివరణ కోరగా ఫిర్యాదుపై విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.


నకిలీ లేబుల్స్ ఉన్న వ్యవసాయేతర వస్తువులను గోదామ్‌లో చూపుతున్న టెక్స్‌మో కంపెనీ లీగల్ అధికారి

చివరి మజిలీకి కష్టాలెన్నో?

- గద్వాల జిల్లాలో సుమారు రూ.28కోట్లతో వైకుంఠధామాలు నిర్మాణం
- కనీస వసతులు తాగునీరు, కరెంటు లేక ఇక్కట్లు
- బీటలువారుతున్న కట్టడాలు
- మందుబాబులకు అడ్డాలు..
- నేటికీ వినియోగంలోకి రాని పలు వైకుంఠధామాలు

అలంపూర్ చౌరస్తా, మే 8: చివరి మజిలీకి సైతం కష్టాలు తప్పడం లేదు. పలు గ్రామాల్లో శ్మశానమే లేకపోవడంతో మైళ్ల దూరం వెళ్తున్నారు. ఉన్న గ్రామాల్లో శ్మశానాలకు దారిలేక అంత్యక్రియల సమయంలో అష్టకష్టాలు పడుతున్నారు. దాంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ గ్రామానికి వైకుంఠధామాలు నిర్మించాలనే ఉద్దేశంతో మొదట రూ. పది లక్షలు మంజూరు చేసింది. ఆ తర్వాత మరింత నాణ్యత ప్రమాణాలతో పాటు నీరు, కరెంటు, అవసరమైన వసతులు కల్పించాలన్న లక్ష్యంతో మరో రూ. 2.6లక్షలు పెంచి మొత్తం రూ.12.60లక్షలు మంజూరు చేసింది. జోగుళాంబ గద్వాల జిల్లాలో మొత్తం 255 గ్రామపంచాయతీలున్నాయి. ఇందులో ఒకటి రెండు గ్రామాలు మినహా జిల్లాలో అన్ని గ్రామాల్లో సుమారు రూ. 28కోట్లతో వైకుంఠధామాలు నిర్మించారు. ఇందులో పంచాయతీ రాజ్ శాఖవారు 219 వైకుంఠాలు నిర్మించగా, మిగతావన్నీ డీఆర్‌డీఏ పరిధిలో నిర్మించారు. ఇవి పూర్తి అయి సుమారు నాలుగేళ్లు కావస్తుంది. చాలా గ్రామాల్లో నేటికీ వైకుంఠాలు వినియోగంలోకి రాలేదు. వెరసి మందుబాబులకు అడ్డాలు మారాయి. ఇంకా నాణ్యతలేమితో నిర్మాణాలు చేపట్టడంతో బీటలువారుతున్నాయి.


కనీసం రోడ్డు సౌకర్యం లేని మారమునగాల శ్మశాన వాటిక

కనీస వసతులేమితో..

వైకుంఠాలలో రెండు దహన వాటికలు, రెండు స్నానపుగదులు, రెండు మరుగుదొడ్లు, చితభస్మాలు, అంత్యక్రియాలకు అవసరమయ్యే సామగ్రిని ఉంచుకునేందుకు ఒక గది, ఒక విశ్రాంతి గదితో పాటు తాగునీరు, విద్యుత్ ఏర్పాటు చేయాల్సి ఉంది. నిర్మాణాలు కట్టి వదిలేశారు తప్ప అందుకు అవసరమైన కరెంటు, నీరు చాలా చోట్ల ఏర్పాటు చేయాల్సి ఉంది. ఊరికి దగ్గర ఉన్నవాటికి మిషన్‌భగీరథ కనెక్షన్ ఇచ్చారు. దూరం ఉన్న చోట బోరు వేయాల్సి ఉన్నది. కానీ గ్రామపంచాయతీ నిధుల లేమితో బోరువేసేందుకు అప్పటి సర్పంచులు కొంతమంది ముందుకురాలేదు. మరి కొన్ని చోట్ల బోర్లు వేసిన విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడం, మోటారు అమర్చకపోవడంతో వృథాగా మిగిలాయి. మానవపాడు మండలం, చిన్నపోతులపాడు గ్రామంలోని వాటిక భవనాల్లో నిత్యం ఉదయం నుంచి చీకటి పడేవరకు పేకాట ఆడుతున్నారు.



మారమునగాల-2 గ్రామంలో ఉన్న శ్మశాన వాటిక దుస్థితి

వినియోగమెప్పుడో..?

గ్రామాల్లో నూతనంగా నిర్మించిన చాలా వాటికలు నేటికీ వినియోగంలోకి రాలేదు. సౌకర్యాలులేమి ఒకటైతే శవాన్ని పూడ్చేందుకు అనువుకానీ (గుట్టలు, బండలు, కొండ ప్రాంతాలు) చోట్లు కావడం మరో కారణం. వాస్తుదోషాల వల్ల కూడా కొన్ని వైకుంఠాలు వినియోంలోకి రాలేదని తెలుస్తోంది. చాలా గ్రామాల ప్రజలు ఎవరైనా చనిపోతే పాత శ్మశాన వాటికల్లోనే అంత్యక్రియాలు జరుపుతున్నారు. జిల్లాలో కొన్ని వాటికలకు సీసీ రోడ్లు నిర్మించిన చాలా గ్రామాలలో కనీస రోడ్లు లేవని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. పూడ్చుకుంటూ పోతే భవిష్యత్‌లో స్థలాల కొరత ఏర్పాడే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ముందుచూపుతో ప్రస్తుత వైకుంఠాలు దహనసంస్కారాలకు అనుకూలంగా నిర్మించారు. కానీ దహన అంత్యక్రియాలు కొన్ని మతాలకే పరిమితమనే నమ్మడం వల్ల దహన సంస్కారాలకు కొన్ని మతాల వారు దూరంగా ఉంటున్నారు. ఇలాంటి అనుమానాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం అధికారుల, ప్రభుత్వంపై ఉంది.

సంప్రదాయానుసారం ఏర్పాట్లు చేశాం

గద్వాల జిల్లాల్లో దాదాపు మృతదేహాలను మట్టిలో పూడ్చివేసే సంప్రదాయం ఉంది. ఖననం చేసే సాంస్కృతి ఇక్కడ లేకపోవడం వల్ల చాలా చోట్ల దహనఘాట్లు నిరుపయోగంగా ఉన్నమాట వాస్తవమే. ఇంకా ఎక్కడైనా పాత వాటిలోనే దహన సంస్కారాలు చేస్తుంటే అందుకుగల కారణాలను విశ్లేషించి అవగాహన కల్పించడమా అవసరమైనా ఏర్పాట్లు చేయడమా ఆయా పంచాయతీల స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

- వెంకట్‌రెడ్డి, డీఎల్‌పీవో, గద్వాల

కాంగ్రెస్‌ను సాగనంపాలి


కిష్టాపూర్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి

ధన్వాడ, మే 8 : అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చని కాంగ్రెస్‌ను ఎంపీ ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేస్తుందన్న ఆశతో ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారని తీరా హామీలను ఏదీ అమలు చేయడం లేదన్నారు. మండలంలోని కిష్టాపూర్, హన్మన్‌పల్లి గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్ షోలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ చేసిన మోసం గ్రహించి ఇప్పుడు ప్రజలు కారు కావాలని కోరుకుంటున్నారన్నారు. రైతు రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిందని, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అని చెప్పి మహిళలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, సునిల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కడపయ్య, గండి బాల్‌రాజు పాల్గొన్నారు.

● నారాయణపేట వైద్య విభాగం : జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి బుధవారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వచ్చినప్పటి నుంచి కరెంట్ కష్టాలు వచ్చాయని, దీంతో పంటలు ఎండిపోయాయని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు సుతారి రాంరెడ్డి, కడెంపల్లి రఘు, బండి మల్లారెడ్డి, సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోసపూరిత మాటలు నమ్మొద్దు


బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మాగనూరు, మే 8 : కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మొద్దని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం మండలంలోని నేరడుగం గ్రామంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో గృహలక్ష్మి, గృహజ్యోతి, రెండు లక్షల రుణమాఫీ, రూ.500లకే గ్యాస్ సిలిండర్ తదితర వాటిని నేటికీ అమలు చేయలేదన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్‌కు మళ్లీ ఓటు వేసి తప్పు చేయరాదని, కారు గుర్తుకు ఓటు వేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వడ్డె కాళప్ప, తంకూరు బసవరాజు, రవిరెడ్డి, నర్సప్ప, ముష్టిరాజు, గొల్ల నర్సప్ప, రామకృష్ణారెడ్డి, అంజప్ప, గడ్డం వెంకటేష్ ఉన్నారు. కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి సలీం, మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరసింహ, మాగనూరు సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మక్తల్, మాగనూరు మండలాధ్యక్షులు షైపాల్‌రెడ్డి, ఎల్లారెడ్డి, మాజీ సర్పంచు ఉశనప్ప పాల్గొన్నారు.

సీఎంను కలిసిన రాజేంద్ర ప్రసాద్ గౌడ్

నారాయణపేట, మే 8 : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్‌గా రాజేంద్ర ప్రసాద్‌ను నియమించడంతో సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డికి, రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ ఆశోక్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.


సీఎం రేవంత్‌రెడ్డితో రాజేంద్రప్రసాద్ గౌడ్ →

ఆలయాల్లో అన్నదానం

నారాయణపేట, వైద్య విభాగం, మే 8 : జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అమావాస్య సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాజు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో సుధాకర్, మనోహర్ ప్రసాద్ గౌడ్, శేఖర్‌రెడ్డి, సైదప్ప, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

● మరికల్ : మండల కేంద్రంలో హనుమాన్‌వాడ ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం గౌని నర్సిరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. అంతకుముందు స్వామి వారి కి అభిషేకం, రుద్రాభిషేకం, ఆకుల పూజ, మహామంగళ హారతి నిర్వహించారు.

మోదీ హయాంలోనే అభివృద్ధి


ప్రచారంలో పాల్గొన్న బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యాంసుందర్‌గౌడ్

నారాయణపేట రూరల్, మే 8 : నరేంద్ర మోదీ హయాంలోనే అన్ని వర్గాల అభివృద్ధి జరిగిందని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యాంసుందర్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని బండగొండ, తిర్మలాపూర్ గ్రామాల్లో పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే అన్ని రంగాల్లో మహిళలకు 33 శాతంతో పార్లమెంట్‌లో బిల్లు పెట్టడం, పేదలకు ఉచిత గ్యాస్ కనెక్షన్‌తో పాటు మరుగుదొడ్లు, రేషన్ బియ్యం మంజూరు చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకంతో నిరుపేదలకు పని కల్పించిన మోదీ ప్రభుత్వం రావాలంటే పాలమూరు ఎంపీ అభ్యర్థిగా డీకే అరుణను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సుజాత, నర్సమ్మ, సూర్యకళ పాల్గొన్నారు.

నీరుగారుతున్న ఉపాధి హామీ పథకం


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామ్‌రెడ్డి

ఊట్కూర్, మే 8 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం నీరుగారుస్తోందని, ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామ్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పెద్దజట్రం గ్రామ చెరువలో పని చేస్తున్న కూలీలతో కాంగ్రెస్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు న్యాయం జరగడం లేదన్నారు. పదేళ్లుగా ఇచ్చిన ఏ ఒక్క హామీని బీజేపీ పార్టీ నెరవే ర్చలేదన్నారు. ఆదాని, అంబానిలకు మేలు చేసేలా చట్టాలను మార్చి ప్రజలకు నష్టం చేశార న్నారు. ప్రభుత్వ రంగ సంస్థలకు అమ్మి ప్రైవేటీకరణ చేశారన్నారు. దేశంలో రైతుల పోరాటా లను అణివేసి కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే పనులు చేస్తున్నారన్నారు. మోదీ ప్రభుత్వ విధానాలతో దేశం అప్పుల కుప్పగా మారిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఇండియా కూటమిని బలర్చి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జోగు శంకర్, ఉపాధి హామీ పథకం నాయకుడు రాజు, కూలీలు పాల్గొన్నారు.

బీజేపీతోనే సుస్థిర పాలన

మాగనూరు, మే 8 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ద్వారా బీజేపీ ప్రభుత్వం సుస్థిర పాలన అందించారని ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరుల రవికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని వర్కూరు, వడ్వాటు గ్రామాల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

జోరుగా ధాన్యం కొనుగోలు

» జిల్లాలో ఈ ఏడాది 1.15 లక్షల ఎకరాల్లో సాగు » గతేడాది కంటే తగ్గిన యాసంగి సాగు విస్తీర్ణం


ఆరబోసిన ధాన్యం

కోస్గి రూరల్, మే 8 : జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వం వరి ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2,200, బీ గ్రేడ్‌కు రూ.2,100 మద్దతు ధర ప్రకటించింది. ఈ యాసంగిలో 1.15 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా, లక్షా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రావచ్చని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా జిల్లాలో ఈ ఏడాది యాసంగి వరి సాగు గత సంవత్సరం కంటే తగ్గింది. భూగర్భ జలాలు తగ్గడంతో రైతులు వరి సాగు వైపు మొగ్గుచూపడం లేదు. దీనికి తోడు గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరి వద్దు.. ఇతర పంటలే ముద్దు అని ప్రచారం చేయడంతో రైతులు వరి సాగుకు దూరమయ్యారు. కొనుగోలు కేంద్రాల ద్వారా క్వింటాలుకు రూ.2,200 చొప్పున కొనుగోలు చేయనుండగా, మ్యాచర్ 17శాతం ఉంటేనే ప్రభుత్వం ధాన్యం కొంటుంది. దీనికి తోడు తరుగు, హమాలీ అని క్వింటాల్‌కు కిలోన్నర తరుగు తీస్తున్నారు. దీనికి తోడు డబ్బులు రావడం కూడా ఆలస్యమవుతోందని బహిరంగా మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు. కర్ణాటకలోని క్వింటాలుకు రూ.2,800 పలకడంతో నారాయణపేట, మక్తల్ ప్రాంత రైతులు అటు వైపు మొగ్గు చూపుతున్నారు.

సాగు తగ్గింది..



జిల్లాలో ఈ యాసంగిలో వరిసాగు తగ్గింది. కానీ కర్ణాటక బార్డర్ రైతులు అక్కడ ధర ఎక్కువ ఉందని రాయచూర్‌కు వెళ్లి ధాన్యం అమ్ముకుంటున్నారు. దీనికి తోడు భూగర్భ జలాలు కూడా తగ్గడంతో గత సంవత్సరం కంటే తక్కువ ధాన్యం వస్తోంది.

\- జాన్ సుధాకర్, జిల్లా వ్యవసాయాధికారి

మద్దతు ధర పెంచాలి



ధాన్యం మద్దతు ధర పెంచితే బాగుంటది. కష్టానికి తగిన ధర పలకడం లేదు. తరుగు పేరుతో కిలోన్నర పోతే మాకు మిగిలేది ఏముంటది. ప్రభుత్వం స్పందించి వచ్చే పంటకైనా మద్దతు ధర పెంచాలి.

\- భీమయ్య, రైతు, గుండ్లపల్లి

మరోసారి మోదీనే ప్రధాని

» బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు


మాట్లాడుతున్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు

నారాయణపేట టౌన్, మే 8 : సొంత మెజార్టీతో మరోసారి నరేంద్ర మోదీ దేశ ప్రధాని కావడం ఖాయమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డితో కలిసి మాట్లాడారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఒకప్పుడు ఉగ్రవాదం ఉండేదని, ఇప్పుడు ఉగ్రవాద రహిత దేశంగా భారత్ మారిందన్నారు. కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించింది కాంగ్రెస్ అని, ఆనాడు పాకిస్తాన్ ఏర్పాటుకు కారణమయ్యిందే కాంగ్రెస్ అన్నారు. రిజర్వేషన్లపై కాంగ్రెస్ అనవసరపు రాద్ధాంతం చేస్తోందని, దేశంలో రిజర్వేషన్లు పుష్కలంగా ఉంటాయన్నారు. అమెరికా, చైనా తర్వాత మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా భారత్ మారిందన్నారు. కుంభకోణాల నుంచి దేశాన్ని బయటకు తీసుకొచ్చిన ఘనత బీజేపీకే దక్కిందన్నారు. గత పదేళ్లలో దేశంలో అతిపెద్ద రాజకీయ పార్టీ కలిగన దేశంగా బీజేపీ అవతరించిందని గుర్తుచేశారు. ఇప్పటి వరకు సుమారు 280 స్థానాల్లో ఎంపీ ఎన్నికలు పూర్తి అయ్యాయని, ఈనెల 10న పేట మినీ స్టేడియం మైదానంలో జరిగే ఎన్నికల ప్రచార సభకు ప్రధాని నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరువుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగురావు నామాజీ, బంగారు శ్రుతి, రతంగ్ పాండురెడ్డి, కొండయ్య, ఎగ్గని నర్సింహులు, శ్రీనివాసులు, కొండా సత్యయాదవ్ పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలి

» కోస్గి ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి

కోస్గి రూరల్, మే 8 : ప్రతీ కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న గ్యారెంటీలను వివరించాలని కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం కోస్గి మునిసిపల్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన పాల్గొని మాట్లాడారు. కోస్గి మండలంలో నాయకులు ఎక్కువై, కార్యకర్తలు తక్కువయ్యారు. కార్యకర్తలను నాయకులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలు కోస్గి నాయకులకు ఒక విషమ పరీక్ష అన్నారు. ఇక్కడ పార్లమెంట్ ఎన్నికల్లో ఏదైనా జరగరానిది జరిగి బీజేపీ గెలిచే పరిస్థితి వస్తే గత పదేళ్లలో జరగని గొడవలు, మత విద్వేశాలు గ్రామాల్లో మొదలవుతాయన్నారు. పాలమూరు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు ఉన్నప్పుడు జరిగిందే.. తప్ప మరెప్పుడూ జరగలేదన్నారు. కొడంగల్ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి అయ్యాడని, అసెంబ్లీ ఎన్నికల కన్న ఇప్పుడు కోస్గి మండలంలో మెజార్టీ వస్తేనే ఏదైన అభివృద్ధి పనులు జరగడానికి ఆస్కారం ఉంటుందన్నారు. రేవంత్‌రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కోస్గిలో పలు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఇక ముందు అది జరగాలంటే కోస్గి మండలంలో ఎంపీ ఎన్నికల్లో మెజార్టీ రావాలన్నారు. పాలమూరు ఎంపీ గెలవాలంటే కొడంగల్‌లో మెజార్టీ రావాలని అందరూ కొడంగల్ వైపు చూస్తున్నారన్నారు. ముఖ్యంగా కోస్గి మునిసిపాలిటీలో నాయకుల నిర్లక్ష్యం కనబడుతోందని, ఒకరికొకరు సహకరించడం లేదన్నారు. ప్రతీ ఒక్కరు నేటి నుంచి ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. అనంతరం మండలంలోని కడంపల్లి, కోస్గికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, పీసీసీ మెంబర్ విజయ్ కుమార్, మునిసిపల్ పార్టీ అధ్యక్షుడు బెజ్జు రాములు, మునిసిపల్ ఫ్లోర్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, నాయకులు నాగులపల్లి నరేందర్, అన్న కిష్టప్ప, హరి పాల్గొన్నారు.

నిస్వార్థంగా పనిచేసేది కార్యకర్తలే

» బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి


మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి

కృష్ణ, మే 8 : నిస్వార్థంగా పనిచేసేది కార్యకర్తలే అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని హిందూపూర్ గ్రామ శివారులో బసవేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల స్థాయి నాయకుల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు ఎన్నికల పోటీ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మధ్య ఉంటుందన్నారు. డీకే అరుణమ్మ ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటి తిరిగి ప్రజలకు వివరించాలన్నారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే మోదీనే ప్రధాన మంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యుడు అమర్‌కుమార్ దీక్షిత్, ఓబీసీ రాష్ట్ర నాయకుడు శంకరోళ్ల రవికుమార్, ఇన్‌చార్జి కర్నెస్వామి, బొక్క బాలిరెడ్డి, సోమ శేఖర్‌గౌడ్, విద్యాసాగర్, మల్లేష్, జయనందన్ రెడ్డి, మాగనూరు మండలాధ్యక్షుడు శ్రీనివాసులు, నారాయణ, నల్లే నర్సప్ప, దండు రాఘవేంద్ర, నారాయణభట్, అశోక్ గౌడ పాల్గొన్నారు.

● ఊట్కూర్ : మండలంలోని ఏ బూత్ కమిటీలో బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు అధిక మెజార్టీ తీసుకొస్తారో వారిని సొంత డబ్బులతో విమానయం చేయిస్తానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఊట్కూర్, పులిమామిడి గ్రామాల్లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు డీకే అరుణ గెలుపు కోసం నిరంతరం పని చేయాలన్నారు. రేపు నారాయణపేటలో జరిగే మోదీ సభకు భారీగా తరలిరావాలని కోరారు. అంతకు ముందు రాష్ట్ర నాయకుడు బి.కొండయ్య మాట్లాడారు. కొల్లూర్ సింగిల్ విండో డైరెక్టర్ లక్ష్మీకాంత్‌రె డ్డితో పాటు మరో 30 మంది బీజేపీ పార్టీలో చేరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, బొక్క బాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు కర్నే స్వామి, భరత్, విజయ్‌కుమార్, కృష్ణయ్య గౌడ్, ఎంపీటీసీ సభ్యులు హన్మంతు, శివప్ప, కిరణ్, భరత్, రమేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

కూలీలు జాగ్రత్తలు పాటించాలి


కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసిన ఎంపీడీవో

కొత్తపల్లి, మే 8 : ఉపాధి కూలీలు జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో జయరాములు పేర్కొన్నారు. మండలంలోని లింగాల్‌చెడ్ గ్రామంలోని చెరువు పూడిక తీత పనులను ఏపీవో సిద్ధేశ్వర్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కొలతల ప్రకారం పనులు చేసి అధిక డబ్బులను పొందాలన్నారు. అదే విధంగా పని ప్రదేశంలో ఎండ నుంచి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని రెండు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి కనీస వసతులు విద్యుత్, మరుగుదొడ్లు, నీటి వసతి ఏర్పాటు చేయాలని పంచాకతీ కార్యదర్శి శ్రీనునాయక్‌కు సూచించారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నారాయణపేట, మే 8 : పట్టణంలోని 20వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం సీవీఆర్ భవన్‌లో నారాయణపేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం శివకుమార్‌రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ హరి నారాయణ్ భట్టడ్ సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో యాసిన్, మోట్కార్ రాఘవేంద్ర, దేవన్న ఉన్నారు.

● మద్దూర్ : మద్దూర్ జడ్పీటీసీ సభ్యుడు రఘుపతిరెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి సంజీవ్, మండలాధ్యక్షుడు నరసింహ, మండల నాయకులు నిడ్జింత తిరుపతిరెడ్డి, రహీం, వీరేష్‌గౌడ్, రమేశ్‌రెడ్డి, సుభాష్, మల్లికార్జున్, సతీశ్ తదితరులు బుధవారం కొడంగల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి తిరుపతిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

● కోస్గి రూరల్ : మండల ఎంపీపీ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం ఎంపీపీ మధుకర్‌రావు కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కొడంగల్ కనీవిని ఎరగని రీతిలో అభివృదిధ జరగనుందని, అభివృద్ధిలో తాము భాగస్వామ్యం కావాలని పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఆయనతో పాటు సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు జాజం వెంకటేష్ కాంగ్రెస్‌లో చేరారు.


కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

బీజేపీలోకి బీఆర్ఎస్ కౌన్సిలర్

నారాయణపేట, మే 8 : నారాయణపేట మునిసిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ మేఘ శ్రీపాద్ కులకర్ణి, అతని అనుచరులు మంగళవారం రాత్రి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో డీకే అరుణను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తామన్నారు. బీజేపీ నాయకులు రతంగ్‌పాండురెడ్డి, పి.శ్రీనివాస్, శ్యామ్‌సుందర్‌గౌడ్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

మరికల్, మే 8 : మండలంలోని ఇబ్రహీంపట్నం గ్రామంలో బుధవారం ఉపాధి హామీ కూలీలకు కౌన్సిలర్ విజయ్, సూపర్‌వైజర్ బాలరాజు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో విద్య వల్ల వచ్చే గౌరవం, విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. చిన్న వయస్సులో చైల్డ్ మ్యారెజ్ చేయడం వల్ల మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. భార్యాభర్తల మధ్య అవగాహన లేకపోవడంతో విడిపోవడం, ఆత్మహత్యలు చేసుకోవడం వంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. 18 సంవత్సరాలు నిండిన మహిళలకు, 21 సంవత్సరాలు నిండిన పురుషులకు వివాహం చేయాలన్నారు. ఎవరైన బాల్య వివాహాలు చేస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. అదే విధంగా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098ను ఉపయోగించుకునే విధానంపై వివరించారు.

పేదల వ్యతిరేకి బీజేపీ : సీపీఎం

దామరగిద్ద, మే 8 : పేదల వ్యతిరేకి బీజేపీని ఓడించి, ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు అంజిలయ్యగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని దేశాయిపల్లి, ముస్తాపేట గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశంలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందన్నారు. వివిధ ప్రభుత్వ సంస్థలను కార్పొరేటర్లకు కట్టబెట్టిందన్నారు. 2014లో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గిస్తానని అధికారంలోకి వచ్చి ధరలు తగ్గించకపోగా ధరలు పెంచి పేదల నడ్డి విరిచారన్నారు. కార్యక్రమంలో సర్పంచు లాలప్ప, గోవిందు, కాంగ్రెస్ నాయకులు నరేందర్‌గౌడ్, మాజీ సర్పంచు రంగయ్యగౌడ్, బొంబాయి రాములు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

మక్తల్, మే 8 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు అద్దంకి దయాకర్ అయోధ్య రాముడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హిందూ వాహిని జిల్లా ప్రముఖ్ అంజన్‌ప్రసాద్ అన్నారు. బుధవారం మక్తల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ గురించి అభ్యంతరకరంగా మాట్లాడారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అద్దంకి దయాకర్ రాముడు, సీత మీ బంధువులా.. మీ కుటుంబ సభ్యులా.. అని మాట్లాడటం అవివేకం అన్నారు. కాంగ్రెస్ డీఎన్ఏలోనే హిందూ వ్యతిరేకత ఉందన్నారు. ఒక వర్గం ప్రజల మెప్పు పొందేందుకు హిందూ సమాజంపై లేనిపోని మాటలు మాట్లాడుతున్నారన్నారు. అయోధ్యలో రామాలయం నిర్మిస్తే కోట్లాది మంది హిందువులు స్వచ్ఛందంగా విరాళాలు అందించిందన్నారు. దీన్ని వ్యతిరేకించిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. రేవంత్‌రెడ్డి, అద్దంకి దయాకర్‌లు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో హిందూ సమాజం ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలన్నారు. హిందూ వాహినీ నాయకులు గోవర్దన్, రవితేజ పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి'

మాగనూరు, మే 8 : కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని టీఎస్ టీపీసీ మాజీ చైర్మన్ దేవర మల్లప్ప పేర్కొన్నారు. బుధవారం మాగనూరు మండలంలోని నేరేడుగమ్ము, వర్కూరు, కొత్తపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత గ్రామాలాభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. మన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి వేయించి చల్లా వంశీచందర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాగనూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, మాజీ సర్పంచు అశోక్ గౌడ్, మల్లేష్, నర్సింహులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే పట్టించుకోరా?

కోస్గి రూరల్, మే 8 : ప్రభుత్వ భూములు ఆక్రమిస్తూ కుంటలను మూసివేసి భవన నిర్మాణాలు చేపడితే ఇరిగేషన్ అధికారులు పట్టించుకోరా? అని మునిసిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి బుధవారం ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖ అధికారులు కుంటలను ఆక్రమిస్తే పట్టించుకోవడం లేదన్నారు. కోస్గి పట్టణ శివారులోని బీసీ కాలనీ సమీపంలో ఓ నాయకుడు కుంటను ఆక్రమించి షెడ్లు నిర్మించుకుంటే ఎందుకు పట్టించుకోవడంలేదన్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ సిబ్బంది బాబయ్య కుంటను పరిశీలించారు. కుంటలో షెడ్లు వేసిన విషయం వాస్తవమేనని ఎఫ్‌టీఎల్ బఫర్‌జోర్ ఏది లేకుండా కుంటలోనే షెడ్లు వేశారన్నారు. త్వరలో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

మక్తల్, మే 8 : మక్తల్ పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో బుధవారం మక్తల్ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రవికుమార్, నాయకులు కట్టసురేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా కింద పెట్టుబడి సాయం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరంతరం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఆగస్టు 15వ తేదీలోపు రూ.రెండు లక్షల వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తామన్నారు. అంతకు ముందు పట్టణంలోని గాంధీ చౌక్ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ప్రచార ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోలపల్లి నారాయణ, శంకరమ్మ, గాయత్రి అనిల్, మందుల నరేందర్, కట్ట వెంకటేష్, కల్లూరి గోవర్ధన్, నూరుద్దీన్, గుంతలి రవి, శంశొద్దీన్, రహీంపటేల్, సలాంనబి ఉమర్, అమరేందర్‌రెడ్డి, నాగరాజు, నీలాగౌడ్, నర్సింహా, కృష్ణ, రమేష్ పాల్గొన్నారు.